నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES

## నేడు భానుపురికి మంత్రి కేటీఆర్



జిల్లా కేంద్రంలో పర్యటించనున్న యువ సారథి

ఐటీ హబ్, మున్సిపల్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు పత్రాల పంపిణీ

అనంతరం బహిరంగ సభ.. అన్ని ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

నల్లగొండలోనూ ఐటీ హబ్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



యువ సారథి, రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పర్యటించనున్నారు. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఐటీ హబ్‌తోపాటు మున్సిపల్ కాంప్లెక్స్, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, పనులను ప్రారంభించనున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 804 మందికి డబుల్ బెడ్రూం ఇండ్ల పత్రాలను అందించనున్నారు. అనంతరం ఏర్పాటు చేసే సభలో ప్రసంగించనున్నారు. మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించగా అధికార యంత్రాంగం అన్ని సిద్ధం చేసింది. మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని మంత్రి ప్రజలను, బీఆర్‌ఎస్ శ్రేణులను కోరారు.



సూర్యాపేటలో విప్రహిత బ్రాహ్మణ సదన్ శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు

# సూర్యాపేట ప్రగతి కోట

## జిల్లా కేంద్రానికి సరికొత్త హంగులు



తొమ్మిదేండ్లలో రూ.8వేల కోట్ల అభివృద్ధి పనులు

తాజాగా రూ.517 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు సిద్ధం

ఆధునిక హంగులతో మెడికల్ కళాశాల, మినీట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు

జిగేల్‌మంటున్న జంక్షన్లు, సెంట్రల్ లైటింగ్ డివైడర్లు

నలువైపులా ఆహ్లాదకరంగా పార్కులు, ఓపెన్ జిమ్‌లు

సీఎం కేసీఆర్ సహకారం.. మంత్రి జగదీశ్‌రెడ్డి కృషి

ప్రజల కల సాకారం చేస్తున్నాం : మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటలో విద్యుద్దీపాల వెలుగుల్లో ఐటీ హబ్

సూర్యాపేట జిల్లా కేంద్రం రూపురేఖలు మారిపోతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, మంత్రి జగదీశ్‌రెడ్డి కృషితో అన్ని హంగులు అద్దుకుంటున్నది. తొమ్మిదేండ్లలో రూ.8వేల కోట్లకుపైగా అభివృద్ధి పనులు జరిగాయి. ఇంకా ఎన్నో పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే మెడికల్ కళాశాల, కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్, మినీట్యాంక్ బండ్ల నిర్మాణంతో పట్టణానికి కొత్త కళ వచ్చింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ఎక్కడికక్కడ ఆహ్లాదాన్ని పంచే పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటయ్యాయి. ఇటీవల సీఎం కేసీఆర్ పలు భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభించి అందుబాటులోకి తెచ్చారు. ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు చేరువవుతుండగా సూర్యాపేట ప్రగతి కోటగా నిలిచింది.

– సూర్యాపేట, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)

మధ్య పేజీల్లో..



సూర్యాపేటలో ముస్తాబవుతున్న సభా ప్రాంగణం

## సీఎం కేసీఆర్ పాలనలోనే బ్రాహ్మణ సంక్షేమం

ఆధ్యాత్మికతను నిలబెట్టడంలో బ్రాహ్మణుల పాత్ర గొప్పది

అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

స్వరాష్ట్రంలోనే ఆలయాలకు పూర్వ వైభవం : దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

8లో..

సూర్యాపేటలో ఘనంగా విప్రహిత బ్రాహ్మణ సదనం ప్రారంభం

హాజరైన బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రముఖులు

ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు భారతదేశమని, హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర గొప్పదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం దురాజ్‌పల్లి వద్ద రూ.2.50 కోట్లతో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదనాన్ని ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానవుడికి సంతృప్తి, ధైర్యం లభిస్తుందన్నారు. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తూ సీఎం కేసీఆర్ ధర్మ పాలన చేస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణులకు ఏ దేశంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని, అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన వేతన వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు కె.వి.రమణాచారితోపాటు పలువురు బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

– సూర్యాపేట, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ)

## మిర్యాలగూడలో అందాల రాశి



మిర్యాలగూడ పట్టణంలో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఆదివారం ప్రముఖ సినీ తార రాశీ ఖన్నా ప్రారంభించింది. తన అంద చందాలతో సందడి చేసింది. అభిమానులు, ప్రజలతో హాయ్ చెబుతూ ఫొటోలు, సెల్ఫీలు దిగింది.

8

– మిర్యాలగూడ, అక్టోబర్ 1